

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
నిజామాబాద్
కామారెడ్డి
శుక్రవారం 13 జూన్ 2025 6 పేజీలు



## ఇందిరమ్మ ఇళ్ల పురోగతిపై
# పోచారం సమీక్ష..

**సూర్య- బాన్సువాడరూరల్**



బాన్సువాడ పట్టణంలోని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులపై రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి గురువారం టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. హైదరాబాద్ బంజారా హిల్స్ తన నివాసం నుండి పోచారం బాన్సువాడ పట్టణ మున్సిపల్ కార్యాలయంలో ఆగ్రోస్ చైర్మన్ కాసులబాలరాజు,మున్సిపల్ కమిషనర్ హరిరాజు, అధికారులు, ప్రజాప్రతిని ధులతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిపై టెలికాన్ఫరెన్స్ నిర్వహించి మాట్లాడారు.బాన్సువాడ పట్టణ కేంద్రంలో మొదటి విడతగా 260 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యా యన్నారు. వార్డులవారిగాఏ వార్డుకి ఎన్ని మంజూరు అయ్యాయో ఇంచార్జ్‌లకు తెలుసన్నారు. అధికారులు, వార్డు ఇన్చార్జి, సభ్యులు లబ్ధిదారుల ఇంటికి వెళ్లి ఇల్లు నిర్మించుకోవడానికి(మిగతా 2లో)

## నిజామాబాద్ జిల్లా కలెక్టరుగా
# టి.వినయ్ కృష్ణ రెడ్డి

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్రంలో పలువురు ఐఏఎస్‌ల బదిలీలు గురువారం జరిగాయి. అందులో భాగంగా నిజామాబాద్ జిల్లా కలెక్టరుగా టి.వినయ్ కృష్ణ రెడ్డి నియమించబడ్డారు. గతంలో పనిచేసిన రాజీవ్ గాంధీ హనుమంతు స్థానంలో నియమితులయ్యారు.



## ప్రభుత్వ పాఠశాలల్లో
# విద్యార్థులను చేర్పించాలి..
## - జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన గుణాత్మక విద్య అందిస్తున్నామని తల్లిదండ్రులు విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు. సదాశివనగర్ మండలం అడ్లూరు ఎల్లారెడ్డి హరిజనవాడ ప్రాథమిక పాఠశాలలో జరిగిన పేరెంట్స్ మీటింగ్‌లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రభుత్వ పథకాలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మధ్యాహ్న భోజన పథకం, రెండు జతల యూనిఫారంలు, పాఠ్యపుస్తకాలు నోట్ పుస్తకాలు అందిస్తున్నామని ఆయన తెలియజేశారు. పైడి ఎల్లారెడ్డి లాంటిదాతల సహకారంతో పాఠశాలలో రంగులు వేయించడం పూర్తి చేయడం జరిగిందని, సామాజిక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడంలో గ్రామాన్ని ఆదర్శంగా తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు యూనిఫామ్స్ పాఠ్యపుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజు, ప్రముఖ శాస్త్రవేత్త పైడి ఎల్లారెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్, మండల విద్యాధికారి యోసేఫ్, జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి వేణుగోపాల్, వయోజన విద్య ప్రాజెక్ట్ అధికారి వెంకటేశ్వర రావు , (మిగతా 2లో)



# లైట్లు మరమ్మత్తులు
## - సూర్య కథానానికి స్పందన

**సూర్య , నాగిరెడ్డి పేట్**

సూర్య ఎఫెక్ట్

నాగిరెడ్డిపేట్ కేంద్రంలోని గోపాల్‌పేట్ ఇందిరానగర్ కాలనీలో బజారు లైట్లు వెలిగేలా గ్రామపంచాయతీ అధికారులు చర్యలు తీసుకున్నారు. కాలనీలో చెడిపోయిన ఎంసీబీని, కాలిపోయిన వైర్లను మార్చి మరమ్మత్తు పనులు జరిపారు. కాలనీలో బజారు లైట్లకు సంబంధించిన ఎంసీబీ చెడిపోయి, వైర్లు కాలిపోయి (మిగతా 2లో)





## బాధిత కుటుంబాలను పరామర్శించిన
# ఎమ్మెల్యే మదన్మోహన్

**సూర్య రాజంపేట**

రాజంపేట మండలంలోని ఇటీవల బస్వన్నపల్లి గ్రామంలో బస్సు ప్రమాదంలో మరణించినటువంటి తాత మనవడి కుటుంబాన్ని పరామర్శించడం జరిగిందని అలాగే కావేటి సంతోష్ ఆక్సిడెంటలో వారి కుమారుడికి గాయాలు అవ్వడంతో వారిని కూడా పరామర్శించి ఆర్గోండ గ్రామంలో అప్పుల బాధతో చెట్టుకు ఉరేసుకుని చనిపోయిన జంగిటి పెంటయ్య కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారని మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర ప్రణీత్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ ప్రెసిడెంట్ సల్మాన్, మండల నాయకులు శ్రీధర్, వినోద్, సంజీవరెడ్డి, సంతోష్ రెడ్డి, జైసింహా రెడ్డి, శివయ్య, ఎయమ్ సి డైరెక్టర్ సాయగౌడ్, గ్రామాల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి , విజయ్ రెడ్డి, యూత్ అధ్యక్షులు నరేష్, భాస్కర్, సీనియర్ నాయకులు నారాయణ, శ్యామ్, శశికాంత్ రెడ్డి, సాయిబాబు , శ్రీనివాస్, రవి, మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



## లక్షలు వెచ్చించారు....
# లక్షణంగా వదిలేశారు

**సూర్య,భీమ్‌గల్**

ప్రజావసరాలు తీర్చేందుకు గత ప్రభుత్వ హయాంలో పట్టణంలో స్థానిక ఎంపిడిఓ ఆఫీస్ ఆవరణలో, పాత తహసీల్దార్ ఆఫీస్, మొగిలి చెరువు వెళ్ళే మార్గంలో పురుషులకు,మహిళలకు, వేర్వేరుగా పబ్లిక్ టాయిలెట్స్ మూడు స్థలాలలో పట్టణ ప్రగతి (మిగతా 2లో)



# ఇందిరమ్మ ఇళ్ల పురోగతిపై పోచారం సమీక్ష..

*(మొదటి పేజీ తరువాయి)*

ప్రోత్సహించాలన్నారు. ఇల్లు నిర్మాణం కోసం అవసరమయ్యేఇసుకరాష్ట్రంలోనేమననియోజకవర్గంలో అతి తక్కువధరలో అందుబాటులోఉండేలా చర్యలు తీసుకున్నా మన్నారు. నియోజవర్గంలోనిబీర్కూర్,కిష్టాపూర్,చించోలి,దామరంచ క్వారీల నుండి ఇసుక అందుబాటులో ఉందన్నారు.,ఒక ఇల్లు నిర్మాణానికి సుమారుగా 20 ట్రాక్టర్లఇసుకఅవసరమవుతుందని అంచనా వేసాం, అందుకు సరిపడా 20 ట్రాక్టర్ల ఇసుకను వారి సొంత స్థలంలో డంపుఅయ్యేలాచ ూసుకోవాలన్నారు. లబ్ధిదారుల ఇండ్ల నిర్మాణం స్లాబ్ వరకు పూర్తవుతే నాలుగు లక్షల రూపాయలు లబ్ధిదారుల అకౌంట్లో జమవుతుందని వారికి అవగాహన కల్పించాలన్నారు.బెస్మిట్ లెవెల్ వరకు ఒక లక్ష,స్లాబ్ లెవెల్ వరకు ఒక లక్ష,స్లాబ్ వేశాక రెండులక్షలు,ఇంటి నిర్మాణం పూర్తి అయితే మిగతా లక్ష మొత్తం 5 లక్షలు విడతలవారిగా చెల్లించడంజరుగుతుందన్నారు.స్థలంఉండిఇల్లునిర్మించుకునేవారు ఎల్ వన్ కేటగిరీ కిందికి వస్తారని, స్థలం లేనివారు ఎల్ 2, కేటగిరి కిందికి వస్తారన్నారు.వార్డు ఇంచార్జి, సభ్యులు వార్డులలో తిరుగుతున్నప్పుడు ఇళ్లు నిర్మించుకోవడానికి స్థలం లేదని చెప్పిన వారి పూర్తి వివరాలు తెలుసుకొని, తన దృష్టికి, అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు.ఇది వరకు బాన్సువాడలో 2500 ఇల్లు (2%దీఎఖ%) నిర్మించి ఇచ్చావన్నారు. ఇప్పుడు ఇందిరమ్మ ఇండ్ల ద్వారా స్థలంఉన్నవారికి260ఇల్లుమంజూరుఅయ్యాయన్నారు.స్థలంలేని వారు %ూ%2 కేటగిరి కిందకు వస్తారని, వారి వివరాలు కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి త్వరలో మంజూరుఅయ్యేలా చూస్తానన్నారు. రెండు మూడు రోజులలో అధికారులు, వార్డ్ ఇన్చార్జిలు,సభ్యుల పనితీరును పర్యవేక్షిస్తానన్నారు. ప్రతి ఒక్క వార్డు ఇంచార్జి విధిగా లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి ఇంటి నిర్మాణంపై అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు జంగం గంగాధర్, దుద్దాల అంజిరెడ్డి, ఎర్వాల కృష్ణారెడ్డి,ఎజాజ్, నార్ల సురేష్, నార్ల రవీందర్,నార్ల ఉదయ్, అసదుద్దీన్ మోసిన్ వార్డు ఇన్చార్జీలు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలి..

*(మొదటి పేజీ తరువాయి)*

గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు. ఇదే గ్రామంలోని ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజు విద్యార్థులకు ఉచిత యూనిఫారం , పాఠ్య పుస్తకాలు మరియు నోటు పుస్తకాలు అందజేశారు.

**పైడి ఎల్లారెడ్డిని అభినందించిన జిల్లా కలెక్టర్**

కామారెడ్డి జిల్లాలోని సదాశినూర్ మండలం అడ్లూరు ఎల్లారెడ్డి హరిజనవాడ ప్రాథమిక పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రక్షిత సంఘం పాల్గొని పాఠశాలకు అందమైన రంగులు వేయించిన ప్రముఖ శాస్త్రవేత్త పైడి ఎల్లారెడ్డి ని ఈ సందర్భంగా అభినందించారు. ఇలాంటి దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పలు మండలాలలోని వెనుకబడిన ప్రాంతాలలో ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకుని అభివృద్ధి చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా పైడి ఎల్లారెడ్డి మాట్లాడుతూ నేను ఒక ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని ఈరోజు సైంటిస్ట్ గా ఎన్నో దేశాలకు సేవలందిస్తున్నానని తెలిపారు. కామారెడ్డి జిల్లాలో ఎన్నో ప్రభుత్వ పాఠశాలలు మూగబోయి ఉన్న కారణంగా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి నా లక్ష్యంగా పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందాలని నా యొక్క ఆశయం ఈరోజు ఎన్నో ప్రభుత్వ పాఠశాలల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నాను రాబోయే రోజుల్లో కూడా ఇలాంటి సేవలు అందిస్తానని తెలియజేశారు ఆయనతోపాటు పాఠశాల సిబ్బంది పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పోచారంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

**- రైతులకు అవగాహన కార్యక్రమం**

**సూర్య,నాగిరెడ్డిపేట్**

ఆరుగాలం కష్టపడి పంటలు పండించే అన్నదాతలకు అవగా హన కల్పించేందుకు ప్రభుత్వం 'రైతుల ముగింట్లో శాస్త్రవేత్తలు' అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాల యం ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ అనిల్ రెడ్డి, రేవంత్ లు అన్నారు. గురువారం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవి ద్యాలయం ఆధ్వర్యంలో మండలంలోని పోచారం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో భాగంగా అన్నదాతలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు అవసరం మేరకే రసాయనాలను వినియోగించుకొని నేలతల్లి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. ఫర్టిలైజర్ దుకాణాలలో విత్తనాలు, పురుగు మందులను కొనుగోలు చేసిన రశీదులను జాగ్రత్తగా భద్రపరుచుకోవాలని సూచించారు. రైతుల ముఖ్యంగా పంట మార్పిడి పాటించి సాగునీటిని ఆదా చేసే పంటలను సాగు చేస్తూ సుస్థిర ఆదాయాన్ని పొందాలని అన్నారు. పర్యావరణాన్ని కాపాడుకునేందుకు రైతులందరూ ఏపుగా చెట్లను పెంచి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయా లన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సాయికిరణ్, హిందుస్థాన్ యూనివర్ లిమిటెడ్ జనరల్ మేనేజర్ అశోక్, రైతులు పాల్గొన్నారు.

## లైట్లు మరమ్మత్తులు

*(మొదటి పేజీ తరువాయి)*

నాలుగు రోజులుగా కాలనీలో బజార్ లైట్లు వెలగక పోవడంతో గురువారం " అంధకారంలో ఇందిరానగర్ కాలనీ" శీర్షికతో సూర్య దిన పత్రిక వార్తను ప్రచురించింది. వార్తకు గ్రామపంచాయతీ అధికారులు స్పందించారు. గ్రామ పంచాయతీకి చెందిన ఎలక్ట్రిషన్ చేత బజారు లైట్లకు సంబంధించిన ఎంసీబీ, కాలిపోయిన వైర్లను తొలగించి మరమ్మతు పనులు జరిపారు. బజారు లైట్లు వెలిగేలా అధికారులు చర్యలు తీసుకున్నారు.



## స్త్రీనిధి లోన్లు అందజేత

**సూర్య,భీమ్‌గల్**

భీమ్‌గల్ మండలంలోని మెండోరా గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకుంటున్న ఇద్దరు లబ్ధిదారులకు ఇందిరా క్రాంతి పదం ఆధ్వర్యంలో స్త్రీ నిధి పథకం ద్వారా ఒక్కొక్కరికి రూపాయలు 40 వేల చొప్పున ఇద్దరు లబ్ధిదారులకు 80 వేల రూపాయలు అందజేయడం జరిగిందని ఎంపీడీవో సంతోష్ కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ఇళ్ల నిర్మాణం కోసం ఆర్థిక సహాయం కొరకు మీ గ్రామ సీసీలను గాని లేదా వివో గాని సంప్రదించి స్త్రీ నిధి కింద లోన్ తీసుకొని నిర్మాణాన్ని త్వరితగతిన ప్రారంభించడానికి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం రవీందర్ సీసీలు శ్రీనివాస్, నరేష్,పంచాయతీ సెక్రటరీ ప్రశాంత్ వివో అధ్యక్షురాలు హర్షిని, డిసిసి కార్యదర్శి కుంట రమేష్,సీనియర్ నాయకులు పల్లె శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## దళిత రత్నకు సన్మానం

**సూర్య- నవీపేట్**




భారతీయ జనతా పార్టీ మండల మాజీ ప్రధాన కార్యదర్శి నందిగాం గ్రామానికి చెందిన గుంజల నాగభూషణం కు మహనీయుల జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం దళిత రత్న అవార్డు అందజేసిన విషయం తెలిసిందే. గురువారం బిజెపి మండల కార్యవర్గం ఏర్పాటు కొరకు నవీపేట్ కు విచ్చేసిన జిల్లా కార్యదర్శి, మండల ఇన్చార్జి సుధాకర్ చారి బిజెపి నాయకులతో కలిసి దళిత రత్న అవార్డు పొందిన నాగభూషణంను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ద్యాగ సరిన్, ప్రధాన కార్యదర్శులు రాజేందర్ గౌడ్, భూషణ్, వంశీ మోహన్, శ్రీనివాస్ గౌడ్, పిల్లి శ్రీకాంత్, ఆనంద్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## స్థానిక సంస్థల ఎన్నికలలో సత్తా చాటాలి

**- జిల్లా కార్యదర్శి సుధాకర్ చారి**

**సూర్య- నవీపేట్**

రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో సత్తా చాటాలని భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శి, మండల ఇంచార్జ్ సుధాకర్ చారి అన్నారు. గురువారం మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల కమిటీని అధ్యక్షుడు ద్యాగ సరిన్ తో కలిసి ఆయన ఏర్పాటు చేశారు. నూతనంగా ఎన్నికైన వారికి నియామక పత్రాలను అందజేశారు. ప్రధాన కార్యదర్శులుగా మంత్రి రాజేందర్ కుమార్ గౌడ్, నీరడి భూషణ్, ఉపాధ్యక్షులుగా కోరే గంగాధర్, బాపాయోళ్ళ అజయ్, పండ్ల శ్రీనివాస్, దర్శనాల వెంకటేష్, నలుగురు కార్యదర్శులు, 46 మంది సభ్యులతో మండల కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల ఇన్చార్జి మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వంపై ప్రజలలో ఉన్న వ్యతిరేకతను దృష్టిలో ఉంచుకొని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ సత్తా చాటి విజయం సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో వంశీ మోహన్, శ్రీనివాస్ గౌడ్, ఆనంద్, రామకృష్ణ, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు పిల్లి శ్రీకాంత్, యువమోర్చా మండల అధ్యక్షులు బండారి రాజశేఖర్, శక్తి కేంద్ర ఇన్చార్జీలు, బూత్ అధ్యక్షులు, వివిధ మోర్చాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కెపి కార్యాలయంలో మహిళా పదాధికారులకు శిక్షణ

**సూర్య- బిక్కనూర్**



రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల మహిళ గ్రామ సంఘలకు నియమించిన పదాధికారులకు గురువారం మండల సమైక్య కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులకు కరీంనగర్ నుంచి వచ్చిన సీని యర్ సిఆర్పిలు శిక్షణ ఇచ్చారు. ఇందులో భాగంగా పదాధికారుల విధులు, బాధ్యతలు, నేర్చుకోవాల్సిన పనితీరు, సంఘాల యొక్క గ్రేడింగ్ ఆర్థిక పరిపుష్టి సాధించుటలో ప్రాధాన్యత క్రమం, అక్షరాస్యాత మెరుగుపరచు కోవడం, కుటుంబ ఆర్థిక పరిస్థితిని అభివృద్ధి చేసుకోవడం వంటి అంశాల పై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సెర్ప్ హైదరాబాద్ కార్యాలయ ప్రాజెక్ట్ మేనేజర్ భీమయ్య, ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ కరుణాకర్, కామారెడ్డి ఏపిడి మురళీకృష్ణ,ఐబీ డీపీఎం సుధాకర్,ఏపిఎం శ్రీనివాస్ మండల సమైక్య పదాధికారులు,మండల సమైక్య అకౌంటెంట్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య

**సూర్య మాక్లూర్**



ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్య తో పాటు ఉచితంగా పాఠ్యపుస్తకాలు,యూనిఫాం, మధ్యాహ్న భోజన సౌకర్యాలు ఉంటాయని నిజామాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంక టేశ్వర రావు అన్నారు. మండ ల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తున్న పాఠ్యపుస్తకాలను అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సదుపాయాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు చదువుల్లో రాణించాలన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీహరి,తదితరులు పాల్గొన్నారు.

## లక్షలు వెచ్చించారు.. లక్షణంగా వదిలేశారు

*(మొదటి పేజీ తరువాయి)*

నిధులతో సుమారు 30 లక్షలతో నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారు. కానీ ప్రస్తుతం నిర్వహణ లోపంతో ఎప్పుడూ తాళాలు వేసే కనిపిస్తున్నాయి.దీంతో పట్టణానికి వచ్చే మండల పరిధిలో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఇప్పటికైన అధికారులు స్పందించి పబ్లిక్ టాయిలెట్స్ కి మరమత్తులు చేయించి వినియోగంలోకి తీసుకురావాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# తల్లి దండ్రులకు గుడ్ ప్రీ న్యూస్ - సర్కార్ బడుల్లోను ప్రీ ప్రైమరీ

**సూర్య - మోపాల్**

చిన్నారుల తల్లి దండ్రులకు ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. ఇక నుంచి ప్రభుత్వ బడుల్లోను ప్రీ ప్రైమరీ విద్యను ప్రవేశపెడుతున్నట్లు ప్రకటించింది. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటి నుంచి పదో తరగతి వరకు పాఠాలు బోదిస్తున్నారు. ఐదెండ్ల లోపు చిన్నారులను అంగన్ వాడి కేంద్రాలకు పంపుతున్నారు. అయితే పాఠశాలల్లో నర్సరీ, యూకేజీ, పేరిట ప్రీ ప్రైమరీ తరగతులు నిర్వహిస్తున్నారు. దింతో చాలా మంది తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రయివేట్ బడులకు పంపుతున్నారు. ఈ క్రమమములో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ పాఠశాల్లోను



నర్సరీ, ఎల్ కేజీ, యూకేజీ, తరగతులకు తెలంగాణ సర్కార్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ విద్య సంవత్సరం నుంచే ప్రీ ప్రైమరీ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిసింది. రాష్ట్రంలోని 210. స్కూల్స్ లో ప్రీ ప్రైమరీ తరగతులు ప్రారంబానికి అనుమతి ఇస్తూ విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఆయా బడుల్లో నర్సరీ, ఎల్ కేజీ, యూకేజీ, విద్యార్థులను చేర్చుకోవాలని ప్రభుత్వం ఆదేశించింది. రాష్ట్ర వ్యాప్తంగా గురువారం నుంచి పాఠశాలలు పునః ప్రారంభం అయినాయి. ఈ నేపత్యంలో ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం గమనార్యం. రాష్ట్రంలో ప్రస్తుతం మూడేన్లు నిండిన చిన్నారులను అంగన్ వాడి కేంద్రాల్లో చేర్చుకుంటున్నారు. చిన్నారులకు నిత్యం పౌష్టిక ఆహారం అందిస్తున్నారు. కేంద్రాల్లో ఆటలు ఆడిస్తూ చదువు చెపుతున్నారు. తాజాగా ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ విద్యను ప్రవేశపెట్టడంతో అంగన్ వాడి, కేంద్రాల పరిస్థితి పై స్పష్టత రావాల్సి ఉంది.

## భక్తిశ్రద్ధలతో హంపి పీఠాధిపతి జన్మదిన వేడుకలు

**సూర్య -బాన్సువాడరూరల్**



కామారెడ్డి జిల్లా బాన్సువాడ డివిజన్ కేంద్రంలో గురువారం హంపి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విద్యారణ్య భారతి స్వామీజీ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో శిష్యులు నిర్వహించారు. బాన్సువాడ అయ్యప్ప లో స్వామీజీ జన్మదిన సందర్భంగా పడిపూజ నిర్వహించారు. అనంతరం స్వామీజీ పాదుక పూజనుఆలయ మాజీ అధ్యక్షులు స్వామీజీ శిష్యులు మామిండ్ల రాజు నిర్వహించారు. అనంతరం భజన అల్పాహార వితరణ గావించారు. ధర్మ పరిరక్షణ కోసం హంపి పీఠం ఎంతో కృషి చేస్తుందని స్వామీజీ ప్రతినిత్యం ఆలయాల పరిరక్షణ ధర్మ రక్షణ కోసం పర్యటిస్తూ ప్రజలను చైతన్యం చేస్తున్నారని మామిండ్ల రాజు అన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భజన బృందం తదితరులు పాల్గొన్నారు

## యోగా సులభ సాధన పద్ధతులపై అవగాహన

**సూర్య- బాన్సువాడ రూరల్.**



అంతర్జాతీయ యోగ దినోత్సవం 2025, దశాబ్ది ఉత్సవ వేడుకలు మాసోత్సవం రూపంలో భారత దేశమంతట ఘనంగా నిర్వహించబడుతున్న సందర్భంలో గురువారం బాన్సువాడలో యోగా సులభ సాధనా పద్ధతులపై అవగాహన కల్పించారు. కామారెడ్డి జిల్లా ఆయుష్ విభాగం డిస్ట్రిక్ ప్రోగ్రాం మేనేజర్ శ్రీకాంత్ ఆకుల పర్యవేక్షణలో బాన్స్ వాడ ఆయుష్ విభాగం అధ్వర్యంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం యోగాచార్య వొట్లం శ్రీనివాస్ యోగా సులభ సాధనా పద్దతులపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. యోగ సాధన అనంతరం జరిగిన కార్యక్రమాలలో యువతతో యోగా నిపుణతను పెంచడానికి మార్గాలను తెలియ జేస్తూ, సాంప్రదాయక యోగా పద్దతులలో ఉన్న ఖఠినమైన పద్దతులను సులభతరం చేస్తూ అందరికి అందుబాటులో ఉండే సులభమైన మార్గాలను అన్వేశిస్తూ యువతలో యోగా పట్ల ఆకర్షణను కలిగించే విధంగా వివరించారు. యువతి, యువకులతో ఆసనాలు వేయించారు. బాన్స్ వాడలో గల పలు "జిమ్" లను సందర్శించి వారికి యోగా సులభ సాధనమని తెలియపరిచారు. ఆసనాలు పరిచయం చేశారు. రాబోయే 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని అందరి సహకారంతో పెద్ద ఎత్తున యువతపాల్గొనివిజయవంతంచేయాలన్నారు. కార్యక్రమాలలో యువకులు, ఎస్ ఆర్ ఎన్ కె డిగ్రీ, ఎస్ ఎస్ ఎల్ డిగ్రీ కళాశాల విద్యార్థిని, విద్యార్థులు తేజశ్రీ, ప్రశాంతి, సుగుణ, సౌజన్య, సౌమ్య, వేద ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బ బాలికల పాఠశాలలో విద్యార్థినిలకు యూనిఫామ్ దుస్తుల పంపిణి

**సూర్య కమ్మర్‌పల్లి**



రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని అందులో భాగంగానే విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్ మహిళా సంఘాల ద్వారా కుట్టించి పంపిణీ చేయడం జరుగుతుందని మండల మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు నరసయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం కమ్మర్పల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల పాఠశాలలో ఐకెపి మహిళా సంఘాల చేత కుట్టిన యూనిఫామ్ దుస్తులను ఆయన స్థానిక ఎంపీడీవో ఎంఈఓ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఐకెపి ఏపీఎమ్ ల ఆధ్వర్యంలో విద్యార్థినిలకు స్కూల్ యూనిఫామ్ దుస్తులను పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలు బలహీన వర్గాలు రైతుల సంక్షేమంతో పాటు విద్యార్థుల సంక్షేమానికి కూడా కట్టుబడి ఉందని అతను అన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో కలిపి మొత్తం 2562 మంది విద్యార్థులకు సంబంధించిన యూనిఫామ్ కుట్టే బాధ్యత మహిళా సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం అప్ప%ఎ%చెప్పిందని సంబంధిత దుస్తుల పంపిణీ ప్రక్రియ ఈ రోజు ప్రారంభించమని ఇంకో రెండు మూడు రోజుల్లో మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో మొత్తం పంపిణీ పూర్తి అవుతుందని, ఈ సందర్భంగా ఐకెపి ఎపిఎం కుంట గంగాధర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజ శ్రీనివాస్, ఎంఈఓ ఆంధ్రయ, కస్తూర్బా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గంగమణి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంకెట రవి, మండల నాయకులు తక్కురి రేవేందర్ ,ప్రవీణ్, జైడి శ్రీనివాస్, బుచ్చి మల్లయ్య, సింగిరెడ్డి శేఖర్, రంజిత్, శివ, ఐకెపి సీసీలు భలే రావు, రవి కుమార్, అలేఖ్య మహిళా సమాఖ్య ప్రతినిధులు కస్తూర్బా పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత పాఠ్య పుస్తకాలు,ఏకరూప దుస్తులు పంపిణీ

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని సజ్జన్పల్లి పాఠశాలలో ఉచిత పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తులను గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వసుధ విద్యార్థులకు అందజేశారు. అనంతరం పాఠశాల బృందంతో సజ్జన్ పల్లి,ఎక్కపల్లి,ఎక్కపల్లి తాండలో ఇంటింటికి తిరుగుతూ బడీఈడుకు వచ్చిన పిల్లలు తప్పనిసరిగా బడిలో చేరాలన్నారు. ఎనిమిదో తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు ఉన్నత పాఠశాలలో చేరివిధంగా ప్రచారం నిర్వహించి పిల్లలకు,పిల్లల తల్లి, దండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. రేపటిలోగా ఏ ఒక్క విద్యార్థి ఇంటి వద్ద ఉండకూడదన్నారు. తప్పనిసరిగా పాఠశాలలో చేరాలని తల్లి, దండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సజ్జన్పల్లి ప్రాథమిక ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం, సత్యనారాయణ, రవి,ప్రతిమ,పరువయ్య, రాజు,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శెట్పల్లి ఉపాధ్యాయ బృందం ప్రదీప్,హరికిషన్,రవి పాల్గొన్నారు.

## సాయుధ దళాల పతాక నిధికి విద్యుత్ శాఖ మాజీ ఉద్యోగి లక్ష రూపాయల విరాళం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



దేశ రక్షణ కోసం తమ జీవితాలను త్యాగం చేస్తూ తమ భార్య పిల్లలను ఇంటి దగ్గరేవుంచి ఎక్కడో దేశ సరిహద్దులలో భారత దేశ రక్షణ కొరకు, భారత ప్రజల సుఖశాంతుల కొరకు పనిచేస్తున్న భారత త్రివిధ దళాల సేవలు మరవలేనివని అందుకే వారి సంక్షేమానికి భారత దేశ పౌరునిగా చేయూతనందిస్తూ వారికి సంఘీభావము తెలుపుతూ సాయుధ దళాల పతాక నిధికి లక్ష రూపాయల చెక్కును .కె.క్రిష్ణ మూర్తి శర్మ (పంతులు) విద్యుత్ శాఖ ఉద్యోగి (రిటైర్డ్) కామారెడ్డి వాస్తవ్యులు ప్రాంతీయ సైనిక సంక్షేమ అధికారి, నిజామాబాద్ మరియు కామారెడ్డి జిల్లాల అధికారి అయిన డి.రమేష్ కి అందజేసినారు. తదుపరి ప్రాంతీయ సైనిక సంక్షేమ అధికారి కె.క్రిష్ణ మూర్తి శర్మ (పంతులు)ని శాలువతో సత్కరించి అభినందించుతూ, .కె.క్రిష్ణ మూర్తి శర్మ (పంతులు) గారిని స్ఫూర్తిగా తీసుకొని కామారెడ్డి మరియు నిజామాబాద్ జిల్లాల నుండి వ్యాపారస్తులు మరియు ప్రజలు దేశ రక్షణలో విధులు నిర్వహిస్తున్న సైనికులకు మరియు వారి కుటుంబాలకి స్వచ్ఛందముగా విరాళాలను అందించి ఆదుకోవాలని తెలిపుతూ, దేశ రక్షణ కొరకు చేసిన త్యాగాలకన్న మించిన త్యాగం మరి ఏది లేదని కొనియాడినారు. ఇట్టి సన్మాన కార్యక్రమములో ప్రాంతీయ సైనిక సంక్షేమ అధికారి (పూ.అ.భ), శ్రీ.డి.రమేష్ మరియు కార్యాలయ సిబ్బంది, బదాం గంగామోహన్, ఉమేర్ తదితరులు పాల్గోన్నారు.

## రుచి అదుర్స్.. కాసులబాలరాజు

**సూర్య -బాన్సువాడరూరల్**



రాష్ట్ర అగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ స్థానిక నాయకులతో కలిసి నూతనంగా ప్రారంభించిన హెూటల్ లో టిఫిన్ ఆరగించి రుచి అదుర్స్అని కితాబిచ్చారు. బాన్సువాడ స్టేడియం కాంప్లెక్స్ లో గురువారం నూతనంగా ఏర్పాటుచేసిన రుచి పూరీ సెంటర్ ను ఆయన ప్రారంభించారు. చికెన్ కర్రీ తో పూరి రుచికరంగా ఉందన్నారు. నాణ్యతతో టిఫిన్ తయారుచేసి, హెూటల్ కు వచ్చేవారి మన్ననలను పొందాలన్నారు. పూరికి ఉపయోగించే నూనె పదార్థాల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చికెన్ కర్రీతో పూరి సెంటర్ ప్రారంభించిన పంతులు రామును ఆయన అభినందించారు. రాజీ పడకుండా శుభ్రతతో కూడిన తినుబండారులుఅందించాలన్నారు. ఆయనవెంట మాజీ మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, రైతు సమితి అధ్యక్షులు దుద్దాలఅంజిరెడ్డి, నాయకులు ఎజాజ్, నార్ల ఉదయ్ తదితరులున్నారు.

## ఐక్యచరణ కమిటీ ఆందోళనతో దిగివచ్చిన టోల్ ప్లాజా సిబ్బంది

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్ర శివారులో 44వ జాతీయ రహదారిపై ఉన్న టోల్ ప్లాజా వద్ద లోకల్ వాహనదారులకు ఇటీవల నూతనంగా వచ్చిన టోల్ ప్లాజా కాంట్రాక్టర్ లోకల్ వాహనాలకు కూడా టోల్ వసూల్ చేస్తుండడంతో గత మూడు నెలలుగా వివిధ రకాలుగా ఆందోళనలు చేపట్టిన ఫలితం లేకపోవడంతో లోకల్ వాహనదారుల ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో గురువారం స్థానిక మార్కెట్ కమిటీ ఆవరణలో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. విషయాన్ని తెలుసుకున్న సీఐ సంపత్ కుమార్ సమావేశ స్థలానికి చేరుకొని ఎలాంటి ఆందోళన నిర్వహించే వద్దని, టోల్ ప్లాజా సిబ్బందిని హుటాహుటిన సమావేశ స్థలానికి పిలిపించారు. గతంలో మాదిరిగా లోకల్ వాహనాలకు టోల్ నుండి మినాయింపు ఇవ్వాలని సూచించారు. దీంతో ఎట్టకేలకు యజమాన్యం దిగివచ్చి లోకల్ వాహనదారులకు పాసులను అందజేస్తామని, అప్పటివరకు ఆధార్ కార్డు చూపిస్తే సరిపోతుందని, ఇకనుండి లోకల్ వాహనాలకు ఎలాంటి చార్జీలు వసూలు చేయమని హామీ ఇవ్వడంతో ఐక్య కార్యాచరణ కమిటీ సభ్యులు సహకరించిన పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం లోకల్ వాహనదారుల విషయంలో ఐక్య కార్యాచరణ కమిటీని ఏర్పాటు చేసిన మండలంలోని రామేశ్వర్ పల్లికి చెందిన నాగర్తి చంద్రారెడ్డిని వాహనదారులు అభినందించారు.

## పాఠశాలలో యూనిఫాంల పంపిణి

**సూర్య నిజాంసాగర్**



మండలంలోని వడ్డేపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులకు యూనిఫాంలను పంపిణీ చేశారు. పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న 149 మంది విద్యార్థులకు యూనిఫాంలను అందజేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు హనుమంతు తెలిపారు ఈ కార్యక్రమంలో ఐకెపి సిసి సాయిలు, డ్వాక్రా సంఘాల గ్రామ సంఘం అధ్యక్షురాలు కైరున్ బి, పర్వాన, లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి ద్వారా రైతుల సమస్యల పరిష్కారం

**సూర్య- బిక్కనూర్**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన భూభారతి ద్వారా పెండింగ్ లో ఉన్న రైతుల భూసమస్యలు పరిష్కారం అవుతాయని మండలంలోని పెద్దమల్లారెడ్డి సింగిల్ విండో సొసైటీ సీఈఓ మోహన్ గౌడ్ చెప్పారు. గురువారం భూభారతి పైలట్ ప్రాజెక్టుగా పెద్దమల్లారెడ్డిని ఎంపిక చేయడంతో స్థానిక సింగిల్ విండో సొసైటీ కార్యాలయ ఆవరణలో భూభారతిపై రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం రైతుల నుండి పెద్ద ఎత్తున దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో సొసైటీ చైర్మన్ బాలగోని రాజా గౌడ్, సొసైటీ డైరెక్టర్లు, గ్రామ రైతులు పాల్గొన్నారు

# అమ్మ మాట అంగన్వాడీ బాట

**సూర్య బాల్కొండ**

బాల్కొండ మండలం కిసాన్ నగర్ గ్రామంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా ఈనెల 10వ తారీఖు నుంచి 17 వ తారీకు వరకు షెడ్యూల్ ప్రకారంగా ప్రీ స్కూల్ యొక్క ప్రాముఖ్యతను అంగన్వాడికి రావడం వల్ల కలిగే లాభాల గురించి ప్రీస్కూల్ నమోదు హాజరును పెంచడం గురించి 3టి6 ఇయర్స్ పిల్లల సర్వాంగ వికాసం కోసం అనగా శారీరకంగా మేధోపరంగా మానసికంగా సృజనాత్మకతపరంగా అక్షరాస్యత పరంగా




వ్యక్తిగత సామాజిక భావోద్వేగ పరంగా నైతికపరంగా సాంస్కృతికపరంగా,సంపూర్ణ వికాసం ప్రతి పిల్లల్లో కలగాలంటే ఈ వయసులో ఐదు సంవత్సరాలలోపు 85% కలగాలంటే అంగన్వాడీలో చెప్పే ప్రీస్కూల్ కార్యక్రమాలకి పిల్లల్ని తప్పకుండా తొమ్మిది నుంచి నాలుగు గంటల వరకు పిల్లల్ని పంపాలని స్పెషల్ ఆఫీసర్ డి డబ్ల్యూ ఓ, ముఖ్య అతిథిగా హాజరై తగు సలహాలు సూచనలు తల్లులకు అందించారు ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రసూల్ బి, బాల్కొండ మండలం సూపర్వైజర్ రమాదేవి ,ఎంపీడీవో విజయ్ భాస్కర్ రెడ్డి,ఎంఈఓ రాజేశ్వర్, ఏపీవో ఇందిరా, కిసాన్ నగర్, సూపర్డెంట్, సెక్రటరీ,ఏ డబ్ల్యూ టీ ఎస్, ఏఎన్ఎం ఆశా వర్కర్లు పిల్లల తల్లులు పాల్గొన్నారు .

# సాహితీ శిఖరం సి నా రె

## -తెరవే జిల్లా అధ్యక్షులు గపూర్ శిక్షక్ - సి నా రె కు తెరవే ఘన నివాళి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

సాహితీ శిఖరం డాక్టర్ సి నారాయణ రెడ్డి అన్ని సాహితీ ప్రక్రియల్లో తన ప్రతిభను చాటిన మహాకవి అని తెరవే జిల్లా అధ్యక్షులు గపూర్ శిక్షక్ అన్నారు.జూన్ 12 గురువారం రోజు కామారెడ్డి లోని కర్షక్ బీఈడీ కళాశాలలో డాక్టర్ సి నారాయణ రెడ్డి వర్ధంతి సభను నిర్వహించారు. చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ విశ్వంభర కావ్యానికి జ్ఞానపీఠ పురస్కారాన్ని అందుకొని తెలంగాణ ప్రాంత ప్రతిభను ప్రపంచానికి చాటిన గొప్ప సాహితీవేత్త సినారె ఎంతోమంది కవులకు తన సాహిత్యాన్ని ఆదర్శంగా నిలిపారని సాహిత్యంలోనే కాకుండా సినీ ప్రపంచంలో కూడా తన అక్షరాల జెండాను ఎగరవేసి గజల్ రంగంలో రారాజుగా నిలిచి ప్రపంచ ప్రసిద్ధిగాంచిన గొప్ప సాహితీ వేత్త గా తెలంగాణ వైభవాన్ని ప్రతిభను తెలిపిన గొప్ప కవిగా నిలిచారని అన్నారు.ఎన్నో పదవుల ను అలంకరించి ఆ పదవులకు గొప్పతనాన్ని



తీసుకువచ్చిన ప్రతిభ డాక్టర్ సి.నారాయణరెడ్డిది అని అన్నారు.సినారె నివాళి కార్యక్రమంలో తెరవే జిల్లా ప్రతినిధులు కాశ నరసయ్య ఎంబారి లింగం చంద్రకాంత్ కౌడి రవీందర్ నాగభూషణం బాల రాజయ్య డిటిఎఫ్ విజయరామరాజు కిషన్ తదితరులు పాల్గొని సినారె రాసిన సినీ గేయాలను కవితలను పాడి వినిపించారు.

## బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనే లక్ష్యంగా కృషి చేయాలి

**సూర్య- బాన్సువాడరూరల్**



బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయా లని ఏ ఎస్ ఆర్ ఫౌండేషన్ వ్యవ స్థాపక అధ్యక్షుడు అయ్యాల సంతోష్ పేర్కొన్నారు.అంతర్జాతీయ బాలకార్మిక నిర్మూలన దినోత్సవం పురస్కరించుకొని బాన్సువాడ పట్టణం, రాజారాం దుబ్బలో గురువారం ఆయన పర్యటించారు. బాల కార్మికుల వల్ల చిన్నారుల తమ అమూల్యమైన బాల్యాన్ని కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నారుల పనిలో పెడితే వారి భవితవ్యాన్ని కాల రాసిన వారు అవుతారని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. చదువు యొక్క ప్రాముఖ్యతను వారికి వివరిం చారు.చదువువల్ల గొప్ప స్థాయికి వెళ్లిన మహనీయుల జీవిత చరిత్రను వారికి తెలియజేశారు. ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని ప్రతి ఒక్కరు పిల్లలను పాఠశాలకు పంపాలని సూచించారు. ప్రభుత్వ%శీ% పేద విద్యార్థుల కోసం అనేక సౌకర్యాలు కల్పిస్తుందని, దాన్ని సద్వినియోగం చేసుకొని పిల్లలను పాఠశాలలో చేర్పించాలన్నారు.

## వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**సూర్య రెంజల్**



వర్షాకాలంలో ప్రమాదాల బారిన పడకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలంటూ ఎస్సై చంద్రమోహన్ సూచించారు. గురువారం రెంజల్ మండలంలోని కళ్యాపూర్ గ్రామం లో ప్రజలకు పోలీస్ శాఖ ఆధ్వ ర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. రాబోయే వర్షాకాలంలో ప్రజలు పాత ఇండ్లలో కూలిపోయే పరిస్థితిలో ఉంటే వాటిని ఖాళీ చేసి సురక్షితమైనటువంటి ప్రదేశంలో ఉండాలన్నారు. విద్యుత్ స్తంభాలను ముట్టుకోరాదన్నారు. రోడ్డుపై గ్రామాలలో వర్షాకాలంలో పెద్ద పెద్ద చెట్ల వద్ద ఉండకూడదని, కూలిపోయే ప్రమాదం ఉంటుందని, వాటి వద్ద ఉండకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# బడిబాట బడి గంట మోగింది

**సూర్య బోధన్**

నిజామాబాద్ జిల్లా బోధన్ విద్యార్థులు బడిబాట బడి గంట మోగింది. వేసవి సెలవులు పూర్తి కావడంతో గురువారం నుంచి స్కూలు ప్రారంభం, వేసవి సెలవులు ఆనందంగా గడిపిన విద్యార్థిని విద్యార్థులు బడి గంట మోగడంతో నూతన ఉత్సాహంతో పాఠశాలకు బయలుదేరారు.ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచడానికి బడిబాటలో భాగంగా ప్రభుత్వ ఉపాధ్యాయులు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించి ప్రభుత్వ పాఠశాలకు విద్యార్థులను పంపించాలని విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు.ప్రవేట్ పాఠశాలలు కూడా విద్యాబోధన నిజామాబాద్ జిల్లాలో రాష్ట్రస్థాయి మొదటి ర్యాంక్ మార్కులు సాధించాలని ప్రవేట్ స్కూల్ యాజమాన్యం గట్టిగా కృషి చేస్తున్నామని విద్యార్థి విద్యార్థులకు మంచి విద్య అందించి రాష్ట్రంలో ఉన్న నిజామాబాద్ జిల్లా బోధన్ ని నంబర్ వన్‌లో ఉంచుతామని తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్ల మార్కౌట్ పై పంచాయతీ కార్యదర్శులతో మండల పరిషత్ అధికారి సమావేశం నిర్వహణ

**సూర్య.బీర్కూర్**



బీర్కూరు మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో గురువారం రోజు పంచాయతీ కార్యదర్శులతో మండల పరిషత్ అధికారి మెహబూబ్ సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి ఇందిరమ్మ ఇండ్లు మంజూరైనటువంటి లబ్ధిదారులకు ఇండ్ల మార్కౌట్ నిర్వహించాలని, అలాగే ఉపాధి హామీ పనులపై మరియు వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు సంభవిస్తాయి కనుక పారిశుధ్యం పై , వర్షపు నీరు చేరి ప్రజలు రోగాల బారిన పడతారు కాబట్టి ఎక్కడ కూడా నీరు నిల్వ ఉండకుండా వాటర్ బాల్స్ వంటివి వేసి తగిన జాగ్రత్తలు పాటించాలని పంచాయతీ కార్యదర్శులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ భాను ప్రకాష్ మరియు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు పంపిణీ

**సూర్య బాల్కొండ**



బాల్కొండ మండల కేంద్రంలోని వినాయక నగర్ ప్రాథమిక పాఠశాలలో గురువారము ఎంఈఓ బట్టు రాజేశ్వర్ చేతుల మీదుగా విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పాఠ్యపు స్తకాలు పంపిణీ చేశారు. ప్రభుత్వం కల్పిస్తున్న మౌలిక సౌకర్యాలు, నాణ్య మైన విద్యాబోధనతో విద్యార్థులకు చక్కని భవిష్యత్తు ఉంటుందని, బడి ఈడు పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లోనే చేరాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో ఏపిఎం గంగాధర్ సిసి విజయలక్ష్మి, సి ఏలు పాల్గొన్నారు.

## ఘనంగా గంగమ్మ ఆలయ వార్షికోత్సవం

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రంలోని స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం పక్కన ఉన్న గంగమ్మ ఆలయ వార్షిక ఉత్సవాలు గురువారం గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా ఉత్సవామూర్తులను ఊరేగింపుగా ఆలయానికి తీసుకువచ్చి ఆలయ ఆవరణలో శివపార్వతుల కళ్యాణాన్ని నిర్వహించారు. అనంతరం గంగపుత్ర సంఘ ఆధ్వర్యంలో అందంగా అలంకరించిన బోనాలను అమ్మవార్లకు సమర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ గంగపుత్ర సంఘ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## విద్యార్థులకు యూనిఫామ్స్ నోటుబుక్కుల పంపిణీ

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ బాలికల పాఠశా లలో గురువారం విద్యార్థినీ విద్యార్థులకు యూనిఫామ్స్, పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకా లను పంపిణీ చేశారు. మొద టగా మహిళా సమైక్య సభ్యులు కుట్టిన యూనిఫామ్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ సెర్ప్ కార్యాలయ ప్రొడక్ట్ మేనేజర్ భీమియ, ప్రోడక్ట్ ఎగ్జిక్యూటివ్ కర్ణాకర్, మండల విద్యా వనరుల అధికారి రాజా గంగారెడ్డి, ఏపీ డి మురళీకృష్ణ, డిపిఎం సుధాకర్, ఐకెపి ఎపిఎం శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## మనస్తవంతో యువకుడి ఆత్మహత్య

**సూర్య- బిక్కనూర్**

డబ్బుల విషయంలో భార్య తల్లితో తలెత్తిన వివాదం కారణంగా యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని పెద్దమల్లారెడ్డి గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన స్వర్ణబాబు (25) అనే యువకుడు తన భార్య మమత, తల్లి దేవవ్వ మధ్య గత నాలుగు రోజులుగా డబ్బుల విషయంలో గొడవ జరగగా తీవ్ర మనస్థాపం చెంది స్వర్ణ బాబు తన రేకుల షెడ్డులో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని శవాన్ని పంచనామా నిమిత్తం కామారెడ్డి ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు.

## మోటాట్ పల్లి లో ఘనంగా బోనాల పండుగ



**సూర్య- బిక్కనూర్**

మండలంలోని మోటాట్ పల్లి లో గురువారం గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో బోనాల పండుగను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ మహిళలు అందంగా అలంకరించిన బోనాలను గ్రామంలో ఊరేగింపు నిర్వహించి గ్రామ దేవతలకు సమర్పించారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండి అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకున్నట్లు గ్రామస్తులు తెలిపారు.

# పరిధి దాటితే వాత తప్పదు

**- డెవలప్మెంట్ చార్జీలు పడకుండా జాగ్రత్త -ఆవశ్యం..! - విద్యుత్ డి ఈ విజయ సారధి**

**సూర్య ఎల్లారెడ్డి**

విద్యుత్తు వినియోగంలో పొదుపు పాటించకుంటే అదనంగా సాధారణ బిల్లుతో పాటు అదనపు ఛార్జీలూ చెల్లించాల్సి ఉంటుంది. వినియోగానికి దరఖాస్తు చేసుకున్న కిలో వాట్ల పరిధి దాటకుండా చూసుకోవాలి. లేదంటే అదనంగా చెల్లించాల్సిందే. ఇటీవల విద్యుత్తు బిల్లుల్లో అదనంగా డెవలప్మెంట్ చార్జీలు చెల్లించాలని కొంతమందికి నోటీసులు అందుతున్నాయి. ఇలా వస్తే దరఖాస్తు చేసుకున్న లోడుకు మించి విద్యుత్తును వాడుకున్నట్లు లెక్క మీటరు దరఖాస్తు సమయంలో.. సాధారణంగా విద్యుత్తు మీటరుకు దరఖాస్తు చేసే సమయంలో అత్యదికులు ఒక కిలోవాట్ సామర్థ్యం చాలని డీడీ చెల్లిస్తారు. నాలుగు బల్బులు, రెండు ఫ్యాన్లు, టీవీ ఉన్నట్లుగా పేర్కొంటారు. కానీ ఇంట్లో కూలర్, ఫ్రిజ్, మీకు తెలుసా? వాషింగ్ మిషన్, రైస్ కుక్కర్ వంటి ఉపకరణాల వినియోగంతో కిలో వాట్ కంటే అధిక లోడు పడుతుంది. ఈ భారం విద్యుత్తు ఫీడర్లపై పడుతుంది. దీన్ని అధిగమించేందుకు అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాటు చేస్తారు. కొత్త స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్లు, వేస్తారు. ఈ ఖర్చును అధిక లోడ్ వినియోగించే వారి నుంచి వసూలు చేస్తారు.అవగాహన లేక..మన ఇంట్లో అదనంగా ఉపకరణాలు తెచ్చుకుంటే వాటికి ఎంత విద్యుత్తు అవసరమో తెలుసుకో వాలి. అధికారుల సూచనల మేర మీటరు సామర్థ్యాన్ని మార్చాలని దరఖాస్తు డెవలప్మెంట్ ఛార్జీలు పడకుండా జాగ్రత్త అవశ్యం చేసుకోవాలి. అదనంగా ఒక కిలో వాట్



కు . 1200. సెక్యూరిటీ డిపాజిట్ కింద రూ.200 మీ-సేవలో చెల్లిస్తే పరిధి మారుస్తారు. దీనిపై అవగాహన లేక ఎంతోమంది. వినియోగ దారులు మనం తక్కువ యూనిట్లే వాడుతున్నాం కదా.. బిల్లు ఎందు కు ఎక్కువ వచ్చిందన్న భావనలో ఉంటారు.ఈ విషయంలో సూర్య మేజర్ న్యూస్ గురువారం సాయంత్రం విద్యుత్తు ,డి ఇ, విజయ సారథి తో చరవాణిలో మాట్లాడారు అందుకు డి ఈ విజయ సారథి మాట్లాడుతూ.. అనుమతి లేకుండా ఆదనపు లోడ్ వాడితే డెవలప్మెంట్ ఛార్జీలు చెల్లించక తప్పదని తెలిపారు. దీనిపై అవగాహన పెంచుకోవాలన్నారు.

## నాగిరెడ్డిపేట్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన డిఎస్పి శ్రీనివాసరావు

**సూర్య, నాగిరెడ్డిపేట్**




నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ను గురువారం ఎల్లారెడ్డి డిఎస్పి శ్రీనివాసరావు తనిఖీ చేశారు.స్థానిక ఎస్సై మల్లారెడ్డి తో కలిసి పోలీస్ స్టేషన్ లోని పలు రికార్డులు, రిజిస్టర్లను క్షుణ్ణంగా పరిశీలించారు. అదేవిధంగా మండలంలో క్రైమ్ రేటు దాని పురోగతి ఏ విధంగా ఉంది తదితర వాటి గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డిఎస్పి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. సాధారణ తనిఖీల్లో భాగంగా నాగిరెడ్డిపేట్ పోలీస్ స్టేషన్ తనిఖీ చేసినట్లు తెలిపారు. స్టేషన్లో అన్ని రికార్డులు, రిజిస్టర్లు సంపూర్తిగా ఉన్నాయని తెలిపారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి సిఐ రవీందర్ నాయక్, స్థానిక ఎస్సై మల్లారెడ్డి, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## అటవీ భూమిని చదును చేస్తున్న జెసిబి సీజ్

**సూర్య, నాగిరెడ్డి పేట్**




అడవిలో భూమిని చదును చేస్తున్న జెసిబి ని పట్టుకుని సీజ్ చేసినట్లు మండల అటవీ శాఖ అధికారి వాసుదేవ్ తెలిపారు. బుధవారం నాగిరెడ్డిపేట రేంజ్ పరిధిలోని రిజర్వ్ ఫారెస్ట్ కంపార్ట్ మెంట్ నెంబర్ 742 లో ఎర్రకుంట తండా శివారులోని అడవిలో మెదక్ జిల్లాకు చెందిన ఓ జెసిబి తో ముళ్లపొదలు తొలగిస్తూ, భూమి చదును చేస్తున్నారన్న సమాచారం మేరకు సంఘటన స్థలానికి అటవీ శాఖ సిబ్బందితో కలిసి వెళ్లి చూడగా జెసిబి డ్రైవర్ పరారీ అయ్యాడన్నారు. దీంతో భూమిని చదును చేస్తున్న జెసిబి ని అదుపులోకి తీసుకొని సీజ్ చేసి స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు ఎఫ్ఆర్వో వాసుదేవ్ తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన ఎంపీడీవో

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని ఎల్లమ్మ తండాలో గురువారం లింగంపేట్ ఎంపీడీవో నరేష్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు వేగవంతంగా ఇండ్లు నిర్మాణం చేయాలని వారికి సూచించారు.వీరి వెంట పంచాయతీ కార్యదర్శి ఇందిరమ్మ లబ్ధిదారులు ఉన్నారు.

## ఆపరేషన్ సిందూర్‌లో పాల్గొన్న జవాన్‌కు ఘన సన్మానం

**సూర్య, నాగిరెడ్డిపేట్**



నాగిరెడ్డిపేట్ మండలం లోని కన్నారెడ్డి గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ మర్కంటి ప్రశాంత్ ను గురువారం ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సురేందర్ మాట్లాడుతూ ఆపరేషన్ సిందూర్ లో పాల్గొని చుక్కలు చూపించిన ఆయన ధైర్యసాహసా లను కొనియాడారు. ఉగ్రవాదాన్ని తుదముట్టించడంలో దేశం మొత్తం సైన్యానికి మద్దతుగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, మాల్ తుమ్మెద సొసైటీ చైర్మన్ దుందిగళ్ళ నర్సింలు, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గుర్రాల సిద్దయ్య, నాయకులు మురళి, రాజారెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, యాదగిరి, ఎండి ఫరీద్, వంశీకృష్ణ గౌడ్, సంతోష్ గౌడ్, బాబురావు, లక్ష్మీకాంతం, శ్రీనివాస్ తదితరులున్నారు.

## విద్యుత్ సరఫరాలో తాత్కాలిక అంతరాయం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

వినియోగదారులకు తెలియజేయునది ఏమనగా శుక్రవారం రోజున ఉదయం 7 నుండి 9 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుంది కావున సహకరించగలరని కోరారు.మరమ్మతుల పనుల నిర్వహణ కారణంగా, క్రింద చూపబడిన ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో తాత్కాలిక అంతరాయం ఏర్పడుతుంది. వినియోగదారులు ఈ తాత్కాలిక అసౌకర్యాన్ని గమనించి, సహకరించవలసిందిగా మనవి. విద్యుత్ అంతరాయం కలిగే ప్రాంతాలు:శిశుమందిర్ స్కూల్ నుండి మోర్ సూపర్ మార్కెట్ వరకు (మెయిన్ రోడ్) ఎన్.జి.ఓస్ కాలనీ సాయిగౌడ్ హోటల్ పరిసర ప్రాంతం సాయిబాబా గుడి రోడ్ లోని మిల్లెట్స్ టిఫిన్ సెంటర్ వరకు ఈ పనులు వినియోగదారులకు మరింత మెరుగైన సేవలందించాలనే ఉద్దేశ్యంతో నిర్వహించబడుతున్నాయి. మీ విలువైన సహకారం కోసం ముందుగానే కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

## పాఠ్య పుస్తకాల పంపిణీ

**సూర్య- నవీపేట్**



నూతన విద్యా సంవత్సరం ప్రారంభం రోజే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందించాలనే విద్యాశాఖ నిర్ణయం మేరకు గురువారం పాఠశాలలు ప్రారంభం రోజు నాగేపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు ఇందిర చేతుల మీదుగా విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. గతంలో ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు సకాలంలో పుస్తకాలు అందక విద్య బోధనపై ప్రభావం చూపేదని. ఈ సమస్యను అధిగమించేందుకు ప్రస్తుతం విద్యా సంవత్సరంలో పాఠశాలల ప్రారంభం రోజే పాఠ్య పుస్తకాలను పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించడం చాలా హర్షించదగ్గ విషయమని ఆమె అన్నారు. ఈ నెల 6 నుంచి 19 వరకు నిర్వహించిన బడిబాట ద్వారా చుట్టుపక్కల గ్రామాల నుండి 52 మంది విద్యార్థులు పాఠశాలలో చేరనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవీందర్, సాయినాథ్, రమాదేవి, లక్ష్మి కాంత్, మారుతి, శారద, శ్రీలత, వాణి, సుజాత, విజయలక్ష్మి, శ్రీనివాస్, గణేష్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి చట్టంపై అవగాహన సదస్సు

**సూర్య,భీమ్‌గల్**



భీమ్‌గల్ మండలం పురాణిపేట్ గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి రెవెన్యూ చట్టంపై తహసీల్దార్ షబ్బీర్ అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూభారతి చట్టం ద్వారా ప్రజల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించనుందన్నారు. రైతులకు భూస్వాములు ఎలాంటి సమస్యలు లేకుండా తమ హక్కులను రిజిస్టరు చేసుకునే అవకాశం ఈ చట్టం కల్పిస్తోందన్నారు. గ్రామస్థాయిలోనే డిజిటల్ రికార్డులు అందుబాటులో ఉండడం ద్వారా నూతన రెవిన్యూ చట్టం పారదర్శకత నిర్వహించబడుతుందన్నారు. ఈ చట్టాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు ఏవైనా సందేహాలు ఉంటే సంబంధిత రెవెన్యూ అధికారులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు దైడి సురేష్, తోట శివ క్రాంతి, సీరం సాగర్, కైరా. శ్యామ్,తోట గణేష్, బాసిరాబాద్ స్వామి, మల్లెల జనార్దన్, తోట శ్రీనివాస్ కార్యకర్తలు, గ్రామాభివృద్ధి కమిటీ, స్థానిక రైతులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ గుడిలో దొంగతనం

**సూర్య- నవీపేట్**

మండల కేంద్రంలో గల లింగమయ్య గుట్ట కాలనీలో నూతనంగా నిర్మించిన ఎల్లమ్మ గుడిలో దొంగతనం జరిగినట్టు గురువారం ఎస్సై వినయ్ కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం బుధవారం సాయంత్రం గుడికి వెళ్లి పూజా కార్యక్రమాలు నిర్వహించి గుడికి తాళం వేసి ఇంటికి వెళ్లి గురువారం ఉదయం గుడికి రాగా గుడి తలుపులు ధ్వంసం చేయబడి ఉన్నాయని. గుడి లోపలికి వెళ్లి చూడగా పంచ లోహాల ఉత్సామూర్తి విగ్రహంతో పాటు గుడిలో ఉన్న పూజ సామాగ్రి తోపాటు 40 అమ్మవారి చీరలు, 25 కేజీల బియ్యం బస్తా కనిపించకపోవడంతో గుడి నిర్వాహకుడు కొత్తూరు శేఖర్ గౌడ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఆయన తెలిపారు.

## బిజెపి నూతన కమిటీని ఏర్పాటు

**- రాబోయే స్థానిక సంస్థల్లో మున్సిపల్ పీఠం దక్కాలి**
**- ప్రతి కార్యకర్త ఒక సైనికుడి వలె పనిచేయాలి.**
**- జిల్లా బిజెపి అధ్యక్షుడు నీలం చిన్న రాజులు..!**

**సూర్య ఎల్లారెడ్డి**



కామారెడ్డి జిల్లా అధ్యక్షులు నీలం చిన్న రాజులు గారి ఆధ్వర్యంలో ఎల్లారెడ్డి బిజెపి పట్టణ నూతన కమిటీ నీ గురువారం స్థానిక పోచమ్మ ఆలయంలో ఏర్పాటు చేశారు ఈ ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షులుగా. అగల్ దివిటి, రాజేష్.ఉపాధ్యక్షులుగా వంగపల్లి, కాశీనాథ్ , పులి, రమేష్ , అల్లం, స్వరూప, జనముల, పోచయ్య బిజెపి జనరల్ సెక్రెటరీలుగా , కుచులకంటి, శంకర్ నాయి,పద్మ,శ్రీను,సెక్రటరీ లుగా బంజపల్లి శివ కుమార్, మామిడి,రమేష్.బత్తిని,పద్మ ,అల్లం,పండరి ,కోశాధికారి గా ఆగల్ దివిటి, గజనంద్ ను ఎన్నుకున్నట్లు తెలిపారు, అనంతరం,ఎల్లారెడ్డి పోచమ్మ ఆలయం లోనీ ఆవరణలోమొక్కలు నాటినట్లు తెలిపారు. జిల్లా బిజెపి అధ్యక్షుడు నీలం చిన్నరాజులు మాట్లాడుతూ మోదీ పాలన 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మాట్లాడుతూ సంకల్ప సభ కార్యక్రమం లో బాగంగా పేదలకు సేవ, అణగారిన వర్గాలకు గౌరవం ప్రధానమంత్రి ఆవాస్ యోజన ద్వారా నాలుగు కోట్ల కు పైగా ఇండ్ల నిర్మాణం, 15 కోట్లకు పైగా గ్రామీణ కుటుంబాలకు హర్ గర్ జల్ యోజన ద్వారా నల్ల కనెక్షన్స్ ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన ద్వారా 51 కోట్లకు పైగా ప్రజలకు భీమా,ప్రధానమంత్రి కిసాన్ సమ్మన్ నిది ద్వారా రైతులకు 6000 ఆర్థిక సహాయం 3.7 లక్షల కోట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు, అనంతరం నూతనంగా ఎన్నికైన వారిని శాలువాతో సన్మానిం చారు, వచ్చే మున్సిపాలిటీ ఎన్నికలలో ప్రతి ఒక్క కార్యకర్త సైనికుల వలె పనిచేసి మున్సిపాలిటీ నీ కైవసం చేసుకోవాలని చెప్పారు ఈసారి మున్సిపాలిటీలో ఎగరబోయేది కాషాయం జండా అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మర్రి బాలకిషన్, కుశలకంటి సతీష్, చాకలి సత్యం, జిల్లా బిజెపి మహిళ నాయకురాలు మ్యాథరి సుజాత శ్రీనివాస్, బిజెపి సీనియర్ , కార్యకర్త కురుమ మల్లన్న, తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# కీలక ఖనిజాల ఉత్పత్తి రంగంలో సింగరేణి తొలి అడుగు

**-కీలక ఖనిజాల ఉత్పత్తికి ప్రముఖ జాతీయ స్థాయి సంస్థ సి ఎస్ ఐ ఆర్ (కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్)**

**- ఇన్స్టిట్యూట్ ఆఫ్ మినరల్స్ అండ్ మెటీరియల్స్ టెక్నాలజీతో ఉమ్మడి అవగాహన ఒప్పందం**

**-కీలక ఖనిజాల అన్వేషణ, పరిశోధన, అధునాతన సాంకేతికత వినియోగం, ఉత్పత్తితో పాటు పర్యావరణహిత పద్ధతుల వినియోగంలో పరస్పర లాభదాయక ఒప్పందం**

**-భువనేశ్వర్ లోని ఐ ఎంఎం టి కార్యాలయంలో కుదిరిన ఒప్పంద పత్రాలపై ఇరు సంస్థల సంతకాలు -సింగరేణి కీలక ఖనిజ రంగ విస్తరణలో ఇది తొలి అడుగు**

**- సీఎండీ నేనావత్ బలరాం నాయక్**

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ కీలక ఖనిజాల రంగంలోకి అడుగుపెడుతున్న నేపథ్యంలో భువనేశ్వర్ లో గురువారం ప్రముఖ పరిశోధన సంస్థ సి ఎస్ ఐ ఆర్ (కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్) దాని అనుబంధ సంస్థ అయిన ఇన్స్టిట్యూట్ ఆఫ్ మినరల్స్ అండ్ మెటీరియల్స్ టెక్నాలజీతో ఒక ఉమ్మడి ప్రయోజన అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. సింగరేణి కీలక ఖనిజాల రంగంలోకి ప్రవేశించడానికి ఇది తొలి మెట్టుగా భావిస్తున్నారు. ఒడిశా రాజధాని భువనేశ్వర్ లో నీతి ఆయోగ్ సభ్యులు, డి ఆర్ డి ఓ మాజీ డైరెక్టర్ జనరల్, పద్మభూషణ్ వీకే సారస్వత్ సమక్షంలో జరిగిన ఒప్పంద సమా వేశంలో సింగరేణి సంస్థ చైర్మన్ మరియు ఎండీ నేనావత్ బలరాం నాయక్, సిఎస్ఐఆర్-ఐఎం ఎంటి డైరెక్టర్ డాక్టర్ రామానుజ్ నారాయణ్ ఇంకా ఇరు సంస్థల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ ఒప్పందం విశేషాలను సంస్థ చైర్మన్ మరియు ఎండీ నేనావత్ బలరాం నాయక్ వివరిస్తూ సింగోణి సంస్థ తన వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సూచనల మేరకు కీలక ఖనిజాల రంగంలోకి కూడా అడుగు పెట్టాలని నిర్ణయించిందని, ఈ నేపథ్యంలో ఈ ఒప్పందం ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుందని తెలియజేశారు. సింగరేణి సంస్థ గనులలో, సింగరేణి ప్రాంతాల్లో ఉన్న వివిధ రకాల కీలక ఖనిజాల ఉనికి అన్వేషణ, ఉత్పత్తిలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన వినియోగం, సహకారం కోసం ఉమ్మడి భాగస్వామ్య పద్ధతిలో ఈ ఒప్పందాన్ని కుదుర్చుకున్నట్లు తెలిపారు. సింగరేణి సంస్థ తాను చేపట్టదలచిన కీలక ఖనిజాల ఉత్ప



త్తిపై ఇచ్చే సూచనలకు అనుగుణంగా సిఎస్ఐఆర్, దాని అనుబంధ సంస్థ అయిన ఇన్స్టిట్యూట్ ఆఫ్ మినరల్స్ అండ్ మెటీరియల్స్ టెక్నాలజీ, భువనేశ్వర్ వారు పూర్తిస్థాయి సాంకేతిక సహకారాన్ని అందించనున్నారని, ఉత్పత్తి సమయంలో పూర్తి పర్యావరణహిత సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాలని కూడా ఒప్పందంలో పొందుపరచడం జరిగిందన్నారు. సింగరేణి ఓపెన్ కాస్ట్ గనులలో కొన్నింటిలో రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ఉన్నట్లు ప్రాథమికంగా నిర్ధారించబడిందని, అలాగే సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం నుండి విద్యుత్ ఉత్పత్తి సందర్భంగా విడుదల అయ్యే ఫ్లై యాష్ లో కూడా వాటిని కనుగొనడం జరిగిందని పేర్కొన్నారు. అలాగే మణుగూరుకు సమీపంలోని దుర్గం గుట్ట బ్లాకులో సగటున 266.21 పీపీఎం స్థాయిలో రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ఉన్నట్లు జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా వారు శాంపిల్స్ ద్వారా నిర్ధారించారని తెలిపారు. ఈ నేపథ్యంలో సింగరేణి సంస్థ తన వద్ద లభ్యమవుతున్న రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ నుండి కీలక ఖనిజాల ఉత్పత్తికి సంసిద్ధమైందని, ఇప్పటికే ఐఎంఎంటి ప్రాథమిక పరిశీలనలో ఫ్లై యాష్, బొగ్గు, సీన్ క్లేలలో రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ఉన్నట్లు నిర్ధారించబడిందని, కనుక దీని కొనసాగింపుగా ఐఎంఎంటితో ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలిపారు. సింగరేణి ప్రాంతంలో 14 రకాల ఖనిజాల ఉనికి కనుగొనబడిందని, వీటిలో లాంథనం, సీరియమ్, ప్రసియోడీమియం వంటి 6 రకాల లైట్ రేర్ ఎర్త్ ఎలిమెంట్స్, అలాగే ఇట్రియం, స్కాండియం, డిస్ప్రోజియం వంటి 8 రకాల హెవీ రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ఉనికిని కనుగొన్నామని, వీటిపై ఇంకా సంపూర్ణ పరిశీలన, విశ్లేషణ, ఉత్పత్తి ప్రక్రియ వంటి అంశాలను ఐఎంఎంటి సంస్థ ద్వారా నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. అంతేకాక ఆస్ట్రేలియాతో కూడా కీలక ఖనిజాల ఉత్పత్తికి సంబంధించిన అవగాహనకు వచ్చామని, దీనిలో కూడా ఐఎంఎంటి సేవలు వినియోగించే అవకాశం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం దేశీయంగా కీలక ఖనిజాల ఉత్పత్తి రంగానికి అధిక ప్రాధాన్యతనిస్తున్న నేపథ్యంలో సింగరేణి సంస్థ కూడా తన వంతుగా కొన్ని బ్లాకులను చేపట్టడానికి సర్వసన్నద్ధమై ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిఎస్ఐఆర్ - ఐఎంఎంటి డైరెక్టర్ రామానుజ్ నారాయణ్ మాట్లాడుతూ సింగరేణితో కుదిరిన ఈ ఒప్పందం ఒక గొప్ప లక్ష్య సాధనకు శ్రీకారం అని పేర్కొన్నారు. ఒప్పంద పత్రాలపై సి ఎస్ ఐ ఆర్ - ఐఎంఎంటి చీఫ్ సైంటిస్ట్ మరియు హైడ్రో & ఎలక్ట్రో మెటలర్జీ శాఖ హెడ్ డాక్టర్ కాళీ సంజయ్, సింగరేణి సంస్థ నుంచి జనరల్ మేనేజర్ (ఎక్స్ప్లోరేషన్)బి.శ్రీనివాస్, బీడీ అండ్ ఎస్.పి జనరల్ మేనేజర్ వి.రామదాసు సంతకాలు చేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్. వి. సూర్యనారాయణ, నైనీ జీఎం సుజయ్ మజుందార్, తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సు లో భూ సమస్యలు కు రెవిన్యూ అధికారులు పరిష్కరిస్తారు

**- ఇది రైతు ప్రభుత్వం - కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పాఠకుల వినోద్ గౌడ్**

**సూర్య ఎల్లారెడ్డి**

భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పాఠకుల వినోద్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లో భూభారతి ని పురస్కరించుకొని రెవెన్యూ సదస్సు ను భూ సమస్యలు ఉన్న రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పాటకుల వినోద్ గౌడ్ రైతులను ఉద్దేశించి మాట్లాడారు, భూ సమస్యలు ఉంటే భూభారతి ద్వారా సద్వినియోగం చేసుకోవాలి అని అన్నారు భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూత నంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని కోరా రు ఎల్లారెడ్డి మండలంలోని. అన్ని గ్రామాలలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను భూ సమస్య లను పరిశీలి ంచి అధికారులు పరిష్కరిస్తారని అన్నారు. ఆయన మాట్లాడుతూ భూ భారతి లో భూ సమస్యలు



పరిష్కరించి, రైతులకు వారి భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం భూభారతి చట్టం అమలు చేస్తోందని తెలిపారు. ఇప్ప టికే మండలాల్లో నూతన చట్టం గురించి ప్రభుత్వ అధికారులు అవగాహన కల్పించారని గుర్తు చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు , గ్రామాల వారీగా రెవెన్యూ సదస్సులు నిర్వ హిస్తున్నారు ఈ రెవెన్యూ సదస్సుల్లో భూ రికా ర్డులలో పేరు, తప్పులు,విస్తీర్ణం హెచ్చు తగ్గులు, వారస త్వ భూములు, భూ స్వభావం తప్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, సర్వేనంబర్ మిస్సింగ్, పట్టా పాస్‌బుక్కులు లేకపోవడం, ప్రభుత్వ భూముల ను నవీకరించడం, సాదాబైనామా కేసులు, హద్దుల నిర్ధారణ, పార్ట- బిలో చేర్చిన భూముల సమస్యలు, భూసేకరణ కేసులు తదితర భూ సమస్యలకు సంబం ధించిన దరఖాస్తులు స్వీకరించి భూ భారతి కొత్త ఆర్.ఓ ఆర్ చట్టం ప్రకారం క్షేత్ర స్థాయిలో విచారణ జరిపి, నిర్దేశిత గడువులోపు పరిష్కరించడం జరుగు తుందని తెలిపారు. వివిధ కారణాల వల్ల రెవెన్యూ సదస్సులో అర్జీలు సమర్పించే అవకాశం లభించని వారు తరువాత కూడా దరఖాస్తు చేసుకోవచ్చని, తెలిపారు.

## ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా

# జిల్లా కలెక్టర్‌ఆశీష్ సాంగ్వాన్ కు అరుదైన గౌరవం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

జిల్లాలో రక్తదాన శిబిరాలను విరివిగా నిర్వహించి దాతల నుండి రక్తాన్ని సేకరించి పేద ప్రజల ఆరోగ్య అసరాల కొరకు వినియోగిం చేందుకు ప్రభుత్వానికి బ్లడ్ యూనిట్స్ ను అందించినందుకు జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ సేవలను ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తెలంగాణ రాష్ట్ర శాఖ గుర్తించి ప్రపంచ రక్తదాతల దినోత్సవం 2025 సందర్భంగా గౌరవ రాష్ట్ర గవర్నర్ మరియు రెడ్ క్రాస్ సొసైటీ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ జిష్ణు దేవ్ వర్మ గారి చేతుల మీదుగా ఈనెల 14 వ తేదీ ఉదయం 10:30 గంటలకు హైదరాబాదులోని రాజ్ భవన్ లో అవార్డును అందుకోను న్నారు.జిల్లా నుండి జిల్లా కలెక్టర్ తో పాటు నరేంద్ర ఆచార్య మట్ సంస్థాన్ కామారెడ్డి వారు కేటగిరి వన్ కింద అవార్డును స్వీకరించనున్నారు.

## భూ సమస్యలు ఉన్న రైతులు రెవెన్యూ సదస్సు లో సద్వినియోగం చేసుకోవాలి

**- తాసిల్దార్ ప్రేమ్ కుమార్**

**సూర్య ఎల్లారెడ్డి**



భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను గురువారం ఎల్లారెడ్డి మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో నిర్వహించామని తెలిపారు, భూ సమస్యలను రైతులు రెవెన్యూ సదస్సును సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు రెవెన్యూ సదస్సు లో భూ సమస్యలు వున్న రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని. ఈ సందర్భంగా అన్నారు, భూ సమస్యలు ఉంటే భూభారతి ద్వారా సద్విని యోగం చేసుకోవాలి అని అన్నారు. భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూత నంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా ఎల్లారెడ్డి మండలంలోని. అన్ని గ్రామాలలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులలో భూ సమస్యలను పరిశీలించి పరిష్కరిస్తారని అన్నారు. రైతులు, ప్రజలతో మాట్లాడి, వారి సమస్యలు భూభారతి ద్వారా పరిష్కారం అవుతాయని అన్నారు ఆయన మాట్లాడుతూ భూ భారతి చట్టంపై అవగాహన కల్పించి, రైతుల సందేహాలను నివృత్తి చేశారు. భూ సమస్యలు పరిష్కరించి, రైతులకు వారి భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం భూభారతి చట్టం అమలు చేస్తోందని తెలిపారు. ఇప్ప టికే మండలాల్లో నూతన చట్టం గురించి అవగాహన కల్పించామని గుర్తు చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు తిమ్మాపూర్ గ్రామంలో ఏర్పాటు చేశారు, గ్రామాల వారీగా రెవెన్యూ సదస్సులు నిర్వ హిస్తున్నామన్నారు. ఈ రెవెన్యూ సదస్సుల్లో భూ రికార్డులలో పేరు, తప్పులు,విస్తీర్ణం హెచ్చు తగ్గులు, వారస త్వ భూములు, భూ స్వభావం తప్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూసమస్యలు, సర్వేనంబర్ మిస్సింగ్, పట్టా పాస్‌బుక్కులు లేకపోవ డం, ప్రభుత్వ భూముల ను నవీకరించడం, సాదాబైనామా కేసులు, హద్దుల నిర్ధారణ, పార్ట- బిలో చేర్చిన భూముల సమస్యలు, భూసేకరణ కేసులు తదితర భూ సమస్యలకు సంబం ధించిన దరఖాస్తులు స్వీకరించి భూభారతి కొత్త ఆర్.ఓ ఆర్ చట్టం ప్రకారం క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, నిర్దేశిత గడువులోపు పరిష్కరించడం జరుగు తుందని తెలిపారు. వివిధ కారణాల వల్ల రెవెన్యూ సదస్సులో అర్జీలు సమర్పించే అవకాశం లభించని వారు తరువాత కూడా దరఖాస్తు చేసుకోవచ్చని, తెలిపారు పట్టణ కేంద్రంలోని భూభారతి సదస్సులో జూనియర్ అసిస్టెంట్ లావణ్య, మణిదీప్ రెడ్డి, శ్రీకాంత్, సర్వేయర్ కరుణాకర్, రెవెన్యూ సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారు

## అదృశ్యమైన వ్యక్తి మృతదేహం లభ్యం

**సూర్య- నవీపేట్:**



మండల కేంద్రంలో గల శివాజీ నగర్ కు చెందిన విక్కీ (25) ఆరోగ్యం బాగాలేక మతిస్థిమితం కోల్పోయి గత మూడు రోజుల క్రితం ఇంటి నుంచి బయలుదేరి అదృశ్యమైన విషయం తెలిసి ంది. గురువారం సాయంత్రం మహంతం చెరువులో గుర్తుతెలియని మృతదేహం లభ్యం కాగా గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందిం చారు. సంఘటన స్థలానికి వెళ్లిన పోలీసులు మృతదేహన్ని పరిశీలించి శివాజీ నగర్ కు చెందిన విక్కి మృతదేహంగా గుర్తించి పంచనామా నిర్వహించి పోస్టుమార్టం కొరకు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై వినయ్ కుమార్ తెలిపారు.

## తక్కల్లపల్లి లో ఇందిరమ్మ ఇళ్ల కు భూమి పూజ

**సూర్య - కథలాపూర్**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని బడుగు బలహీనవర్గాల కోసం నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కు గురువారం భూమి పూజ నిర్వహిం చారు.ఈ సందర్భంగా ఇందిరమ్మ కమిటీ సభ్యుడు,బిసి సెల్ మండల అధ్యక్షుడు అల్లకొండ లింగం గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశం ను ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఎ ఇ శ్రేయ, పంచాయతీ కార్యదర్శి పూజిత, ఎ ఎం సి డైరెక్టర్ అల్లకొండ విజయ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు దమ్మ తిరుపతి, రాజ గంగారాం తదితరులు ఉన్నారు.